**PRESS MONITPOR**

Publication : Andhra Jyoti
Edition : Hyderabad
Date : February 22, 2017

# తెలంగాణలో రూ.300 కోట్లతో ప్లాంట్లు

## హెచ్ఎస్ఐఎల్ ఎండి సందీప్ సోమానీ వెల్లడి



కొత్త ఎయిర్‌కూలర్లతో సందీప్ సోమానీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : శానిటరీవేర్ ఉత్పత్తుల సంస్థ హెచ్ఎస్ఐఎల్.. తెలంగాణలో ఏర్పాటు చేస్తున్న ప్లాస్టిక్స్ పైప్స్ (సిపివిసి), సెక్యూరిటీ క్యాప్స్ అండ్ క్లోజర్స్ ఉత్పత్తుల ప్లాంట్లను ప్రారంభించేందుకు రెడీ అవుతోంది. మంగళవారం నాడిక్కడ మార్కెట్లోకి హింద్‌వేర్ స్నోక్రెస్ట్ ఎయిర్‌కూలర్స్‌ను మార్కెట్లోకి విడుదల చేసిన సందర్భంగా హెచ్ఎస్ఐఎల్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సోమానీ మాట్లాడుతూ.. మెదక్ జిల్లా ఇస్నాపూర్‌లో ఏర్పాటు చేస్తున్న సిపివిసి పైప్స్ ప్లాంట్‌ను ఏప్రిల్‌లో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే సెక్యూరిటీ క్యాప్స్ అండ్ క్లోజర్స్ ప్లాంట్‌లో ట్రయల్ ప్రొడక్షన్‌ను మార్చిలో చేపట్టి జూలై నాటికల్లా పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు సందీప్ వెల్లడించారు. సిపివిసి ప్లాంట్ కోసం 150 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనుండగా సెక్యూరిటీ క్యాప్స్ ఉత్పత్తుల ప్లాంట్‌పై 145 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టినట్లు ఆయన చెప్పారు.

### రూ.60 కోట్లతో బీబీనగర్ ప్లాంట్ విస్తరణ..

హైదరాబాద్ సమీపంలోని బీబీనగర్ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 60 కోట్ల రూపాయల పెట్టుబడితో విస్తరించనున్నట్లు సందీప్ సోమానీ చెప్పారు. ప్రతిపాదిత పెట్టుబడులతో ఏటా 38 లక్షల పీస్‌లుగా ఉన్న శానిటరీవేర్ ఉత్పత్తుల సామర్థ్యం 42 లక్షలకు చేరుకోనుందని అన్నారు. అలాగే వాటర్ హీటర్స్ ప్లాంట్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు సందీప్ తెలిపారు. యూరోపియన్ భాగస్వామి గ్రూపే అట్లాంటిక్ ఇంటర్నేషనల్ భాగస్వామ్యంలో ఈ ప్లాంట్‌ను నెలకొల్పనున్నట్లు ఆయన చెప్పారు.

### ఎయిర్ కూలర్స్ మార్కెట్లోకి..

విస్తరణలో భాగంగా హింద్‌వేర్‌స్నోక్రెస్ట్ బ్రాండ్‌తో ఎయిర్‌కూలర్స్ మార్కెట్లోకి అడుగుపెట్టినట్లు సందీప్ సోమానీ వెల్లడించారు. కంపెనీ ఇప్పటికే వాటర్ హీటర్స్, ఎయిర్, వాటర్ ప్యూరిఫైయర్స్, ఎగ్జాస్ట్ ఫాన్స్ సహా కిచెన్ ఎక్విప్‌మెంట్‌లో కీలకంగా ఉందని ఆయన చెప్పారు. వినియోగదారులకు ఎప్పటికప్పుడు కొత్త ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నామన్నారు.